రంగధాముని చెరువుపై గణనాథుడి శోభాయాత్ర భక్తుల సందడి

సేవాలాల్‌నగర్‌లో గణనాథుడి శోభాయాత్రలో లంబాడీల నృత్యాలు

కేపీహెచ్‌బీకాలనీ:మూసాపేటలో శోభాయాత్రతో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

బాలాజీనగర్‌లో గణనాథుడి పూజలో ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, భక్తులు

గంగ ఒడికి గణనాథుడు

అంగరంగ వైభవంగా శోభాయాత్ర వేడుకలు

ఉత్సాహంగా పాల్గొన్న యువకులు, చిన్నారులు, మహిళలు

కేపీహెచ్‌బీ కాలనీ/బాలానగర్/మాదాపూర్/మియాపూర్, సెప్టెంబర్ 17: గణేశ్ నవరాత్రోత్సవాలు ముగియడంతో భక్తులు గంగమ్మ ఒడిలోకి గణనాథులను చేర్చారు. మంగళవారం వినాయక నిమజ్జన వేడుకలు కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో కోలాహలంగా సాగాయి. ఆయా కాలనీలు, వినాయక ఉత్సవ కమిటీలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మండపాలలో ఏర్పాటు చేసిన గణనాథులను పురవీధుల్లో అంగరంగ వైభవంగా బ్యాండ్ మేళాల చప్పుళ్లతో యువతీయువకులు, మహిళలతోపాటు చిన్నాపెద్దా తారతమ్యాలు మరిచి ప్రజలంతా ఉత్సాహంగా నిమజ్జన వేడుకల్లో పాల్గొని నృత్యాలు చేశారు. వైభవోపేతంగా సాగిన నిమజ్జన వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున కాలనీల్లోకి వచ్చారు. పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో వినాయక పూజలలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు

దుండిగల్ తండా-2లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు చేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

బాలానగర్ : ఘణనాథులను నిమజ్జనం చేస్తున్న సిబ్బంది

గణపతి లడ్డూకు భలే క్రేజ్

బాలాజీనగర్ డివిజన్ సేవాలాల్ నగర్‌లో రూ.9.02 లక్షలకు లడ్డూను వేలంపాటలో దక్కించుకున్న పి.రమేశ్. – కేపీహెచ్‌బీకాలనీ

కొండాపూర్ డివిజన్ రాజరాజేశ్వరి నగర్ కాలనీలో శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను వేలం పాటలో రూ.5,71,000లకు అబ్రహం, సుధీర్, సాహితీలు సొంతం చేసుకున్నారు. – కొండాపూర్, సెప్టెంబర్ 17

మాదాపూర్ విలేజ్‌లో స్కైటీం గణేష్ యూత్ ఆధ్వర్యంలోని వినాయక మండపంలో నిర్వహించిన వేలంలో రూ.5,01,000లకు లడ్డూను స్థానికుడు అనిల్ యాదవ్ దక్కించుకున్నారు. – మాదాపూర్, సెప్టెంబర్ 17

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, పాతపంచాయతీ కార్యాలయం సమీపంలోని వినాయకుడి లడ్డూను రూ.5లక్షల20 వేలకు కైవసం చేసుకున్న కొలను భద్రారెడ్డి కుటుంబసభ్యులు

మాదాపూర్ :సాయినగర్ యూత్ అసోసియేషన్ గణనాథుని లడ్డూను రూ.24లక్షలకు కైవసం చేసుకున్న వ్యాపారి శ్రీనివాస్‌చౌదరి

కేపీహెచ్‌బీ కాలనీ : డివిజన్ సర్దార్‌పటేల్ నగర్‌లోని గణనాథుడి లడ్డూను రూ.5.40లక్షలకు వేలం పాటలో దక్కించుకున్న ఎం.బాలాజి

మాదాపూర్:హరిజన బస్తీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను రూ.5.11లక్షలకు కైవసం చేసుకున్న స్థానికుడు ఈరన్ క్రిష్ణ

కేపీహెచ్‌బీ కాలనీ: 3వ ఫేజ్ శివశక్తి కల్చలర్ అసోసియేషన్ గణనాథుడి లడ్డూను రూ.3.10లక్షలకు కైవసం చేసుకున్న గంధం భానుప్రకాశ్

అల్లాపూర్ : కబీర్‌నగర్ సంక్షేమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లడ్డూ వేలం పాటలో రూ.3.33 లక్షలకు కొనుగోలు చేసిన తిరుమలేశ్ యాదవ్

దుండిగల్ : మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్‌లోని ప్రణీత్‌ప్రణవ్‌బ్లూమ్స్‌లోని గణపతి లడ్డూను రూ.2లక్షల 12వేలకు దక్కించుకున్న స్థానికులు కల్యాన్

దుండిగల్ : సుభాశ్‌నగర్ డివిజన్ పరిధి ఎస్సార్‌నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయకుడి లడ్డూను రూ.3లక్షల85వేలకు దక్కించుకున్న పీవీ.భాస్కర్‌రెడ్డి


కేపీహెచ్‌బీ కాలనీ: మూసాపేట ముస్కీపేట జనతానగర్ గణనాథుడి లడ్డూను వేలంపాటలో రూ.2.20 లక్షలకు కైవసం చేసుకున్న మైనార్టీ సోదరుడు నవాజ్

మాదాపూర్:హ్యాపీ హోం అపార్ట్‌మెంట్ గ్రీన్ విల్లాస్‌లోని గణేశ్ లడ్డూలను రూ.1.80.514లకు దక్కించుకున్న కొమ్ము శ్రావణ్‌కుమార్, భవాని దంపతులు

– మూసాపేటలోని హనుమాన్ చౌక్ వీరాసావార్కర్ గణనాథుడి లడ్డూను రూ.3.10 లక్షలకు కొడిచర్ల నాగయ్య కైవసం చేసుకున్నాడు.

– మూసాపేట శక్తినగర్‌లో గణనాథుడి లడ్డూను లోకేశ్ రూ. 3లక్షలకు కైవసం చేసుకున్నాడు.

– కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లో గణనాథుడి లడ్డూను సి.వెంకటేశ్వర్‌రావు రూ. 90 వేలకు కైవసం చేసుకున్నాడు.

– మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో గణనాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన స్థానిక ఎమ్మెల్యే, పీఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ.

అల్లాపూర్ : అల్లాపూర్ డివిజన్ పరిధి శ్రీవి వేకానందనగర్‌లో వీ-టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మొదటి లడ్డూ రూ.1.65,116లక్షలకు పవన్‌కుమార్, రెండో లడ్డూ రూ.75,116 దేవరంటి మస్తాన్‌రెడ్డి, మూడో లడ్డూ రూ.73,116వేలకు సురేశ్ సొంతం చేసుకున్నారు.

కేపీహెచ్‌బీకాలనీ:మూసాపేట నవయువక వినాయకుడి గణనాథుడి లడ్డూను రూ.1.72 లక్షలకు దక్కించుకున్న కె.సంతోష్‌కుమార్

మౌలిక వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే గాంధీ

మాదాపూర్, సెప్టెంబర్ 17: మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని, కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన అంతర్గత సీసీ రోడ్లను దశలవారీగా పూర్తి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో రూ. 50 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులను స్థానిక ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. అనంతరం గోకుల్ ప్లాట్స్‌లోని రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టిన శంకరయ్య యాదవ్ పార్క్‌లో సుందరీకరణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో గోకుల్ ప్లాట్స్ నాయకులు సాంబశివరావు, బ్రిక్ శ్రీను, గుమ్మడి శ్రీనివాస్, సంజీవరెడ్డి, శివాజీ, సాంబయ్య, ప్రభాకర్, కృష్ణ, అష్రాఫ్, కరీం తదితరులు ఉన్నారు.

చందానగర్‌లో 'స్వచ్ఛత హీ సేవా' అవగాహన

కొండాపూర్, సెప్టెంబర్ 17: ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛ నగరం, రాష్ట్రం సాధ్యమవుతుందని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం చందానగర్ సర్కిల్ -21 కార్యాలయం ఆవరణలో డిప్యూటీ కమిషనర్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీ సేవా అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్వచ్ఛమైన ఇళ్లు, పరిసరాలతోనే స్వచ్ఛత సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 'స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో అవగాహన కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంఓహెచ్ రవికుమార్, ఇతర సిబ్బంది, నాయకులు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

కొండాపూర్, సెప్టెంబర్ 17: కొండాపూర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వ్యర్థాల సేకరణలో నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న తీరును వివరించారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలీసుల అదుపులో అనుమానాస్పద వ్యక్తి

కొండాపూర్, సెప్టెంబర్ 17: అయ్యగారి వేషాధారణతో కాశీ నుంచి వచ్చానంటూ అనుమానాస్పదంగా గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ ఏ బ్లాక్‌లో సంచరిస్తున్న ఓ వ్యక్తిని పట్టుకున్న కాలనీవాసులు పోలీసులకు అప్పగించారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ... కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతూ పెండ్లి కానీ వారికి పెండ్లిలు, పిల్లలు లేని వారికి పిల్లలు కలిగేలా చేస్తానంటూ వేలల్లో డబ్బులు వసూలు చేస్తుండటంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే కాశీ నుంచి వచ్చానంటున్న వ్యక్తి ప్రవర్తన అనుమానంగా ఉండటంతో అతడిని పట్టుకుని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

గాజులరామారం దేవేందర్‌నగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

బాలానగర్ శోభన సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపిన కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి తదితరులు

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలతో అభిషేకం చేస్తున్న వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు

మియాపూర్/దుండిగల్/శేరిలింగంపల్లి/కొండాపూర్/బాలానగర్/కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 17:సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటును నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, నియోజకవర్గ తదితరులు పాల్గొన్నారు.

– దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో చైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణికృష్ణ పాల్గొని జాతీయపతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ కె.సత్యనారాయణరావు, మేనేజర్ సునంద, గండిమైసమ్మ-దుండిగల్ తాసీల్దార్ మతిన్‌లతో పాటు పలువురు కౌన్సిలర్లు, వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.– కుత్బుల్లాపూర్-గాజులరామారం జంట సర్కిళ్లతోపాటు కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయాల ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మూడు రంగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్‌లో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

బీఆర్ఎస్ నాయకుడు మాధవరం రంగారావు ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ రోడ్డులోని గోవింద్ హౌటల్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహాన్ని పాలతో అభిషేకం నిర్వహించారు.

– గాజులరామారం(సర్కిల్)డివిజన్ పరిధిలోని దేవేందర్‌నగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్యే వివేకానంద్ బీఆర్ఎస్ శ్రేణులతో క్షీరాభిషేకం చేశారు.

– తెలంగాణ రాష్ట్ర సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడాన్ని నిరసిస్తూ బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి బాలానగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు బాలానగర్ శోభన సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెపారు.

– సీఎం రేవంత్‌రెడ్డి తీరును నిరసిస్తూ కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ రింగ్‌రోడ్ సమీపంలోని తెలంగాణ తల్లీవిగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.

కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ రింగ్‌రోడ్డు సమీపంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు


గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణతల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా తదితరులు

గండిమైసమ్మలోని జిల్లా తెలంగాణ భవన్‌లో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

సూరారం డివిజన్ మార్కండేయనగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

ప్రభుత్వ కార్యాలయాల్లో జండావిష్కరణ

కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ తదితరులు

దుండిగల్/కుత్బుల్లాపూర్, సెప్టెంబర్17: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డి.సౌజన్యతో పాటు కార్పొరేటర్లు ప్రణయయాదవ్, గాజులసుజాత, రాఘవేంద్రరావు,పావని జగదీశ్ యాదవ్, రాజేశ్వరి, వెంకట్రామయ్య, శ్రీరాములు, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతిసతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీని విమర్శించే నైతిక హక్కు లేదు

చింతల్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ప్రెస్‌మీట్

చింతల్ ఎమ్మెల్యే క్యాంపులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ శ్రేణులు

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్17 : వైఎస్ఆర్‌సీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అంటూ అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలోకి దూరే మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌కు విద్యావంతుడు, ప్రజాక్షేత్రంలో నిత్యం ఉండే ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ శ్రేణులు ఖండించాయి. మంగళవారం చింతల్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కుత్బుల్లాపూర్‌ను వేలాది కోట్ల రూపాయాలతో అభివృద్ధి చేసి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత కేపీ వివేకానంద్‌కు ఉందన్నారు. ఎన్నికల్లో సానుభూతి కోసం ఓట్ల కోసం ఎమ్మెల్యే తల్లిదండ్రులను తిట్టినందుకు కాస్త సహనాన్ని కోల్పోయారే తప్పా అయినా ఒక వ్యక్తిపై చెయ్యి చేసుకోవడం సంస్కారం కాదని 24 గంటల్లో క్షమాపన చెప్పి తన వివేకాన్ని చాటుకున్నాడన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సురేశ్‌రెడ్డి, కేఎం గౌరీశ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, ఉద్యమ కారులు సంపత్‌మాధవరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరశె శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు కమలాకర్, కాలే నాగేశ్, జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, శౌకత్, నదీమ్‌రాయ్, సత్తీశ్, ఇస్మాయిల్, ముసాఖాన్, మెట్ల శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

బాలానగర్ కల్యాణినగర్‌లో విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

జగద్గిరిగుట్ట డివిజన్‌లో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

బాలానగర్/జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 17: శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మంగళవారం బాలానగర్ డివిజన్ కల్యాణినగర్‌లో శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. విశ్వకర్మ ఉత్సవ కమిటీ సభ్యులు వసంతరావు చారి, నడిమింటి బాలకృష్ణచారి పాల్గొన్నారు.

– ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ భవానీనగర్‌లో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని యజ్ఞమహోత్సవం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ కమిటీ అధ్యక్షులు రామలింగ స్వామిచారి నేతృత్వంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన యజ్ఞ, హోమాది కార్యక్రమాలకు కార్పొరేటర్ ముద్దం నర్సింహ పూజలు చేశారు.

– కేరళ విశ్వకర్మ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిరోజ్‌గూడలో జరిగిన కార్యక్రమానికి బాలానగర్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య హాజరయ్యారు.